RNI NO:APTEL /2023/90201

# రాజధాని వాయిస్

తెలుగు దినపత్రిక

web : www.rajadhanivoice.in rajadhanivoicedaily@gmail.com

విలేఖరులు కావలెను
రాజధాని వాయిస్ తెలుగు దినపత్రికలో కొనసాగుటకు
గుంటూరు,పల్నాడు,జిల్లాలలో స్టాఫర్లు
నియోజకవర్గాలకు ఇంచార్జులు మరియు
మండలాల వారిగా విలేఖరులు కావవలెను
ఆసక్తి గలవారు సంప్రదించగలరు.
9030343195
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

సంపుటి : 02 | సంచిక : 298 | 19 శనివారం సెప్టెంబరు 2026 | ఎడిటర్ : పొగళ్ల పూర్ణచంద్రరావు | పేజీలు : 4 | వెల : రూ.1/-

## ఏపీఆర్ఎస్‌లను ప్రతిభా కేంద్రాలుగా తీర్చిదిద్దాలి: లోకేష్

- అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా వ్యవస్థకు రూపకల్పన
- ఏఐ శిక్షణ, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లకు ఆమోదం
- 59వ గవర్నింగ్ బాడీ సమావేశంలో కీలక నిర్ణయాలు



అమరావతి, సెప్టెంబర్ 18 : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రతిభావంతులను తయారుచేసే అత్యుత్తమ విద్యా కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని తన నివాసంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ 59వ గవర్నింగ్ బాడీ సమావేశంలో ఆయన పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థులకు ప్రపంచ స్థాయి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో విద్యా వ్యవస్థలో సంస్కరణలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలలు కేవలం విద్యా బోధనకే పరిమితం కాకుండా భవిష్యత్ నాయకులు, శాస్త్రవేత్తలు, పరిపాలనా అధికారులు తయారయ్యే కేంద్రాలుగా మారాలని అన్నారు. ఇప్పటివరకు ఈ విద్యాసంస్థల్లో చదివిన అనేక మంది ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్, ఐఎఫ్ఎస్ అధికారులుగా ఎదిగిన విషయాన్ని గుర్తు చేస్తూ మరింత మంది ప్రతిభావంతులను తయారుచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించే చర్యలను కూడా కొనసాగించాలని సూచించారు.సాంకేతిక రంగంలో వేగంగా జరుగుతున్న మార్పులను దృష్టిలో ఉంచుకుని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల్లో కృత్రిమ మేధస్సు శిక్షణను తప్పనిసరి చేయాలని సమావేశం నిర్ణయించింది. విద్యార్థులకు అధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉండేలా అత్యాధునిక కంప్యూటర్ ప్రయోగశాలలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా పది రెసిడెన్షియల్ విద్యాసంస్థలను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లుగా అభివృద్ధి చేసే ప్రతిపాదనకు గవర్నింగ్ బాడీ ఆమోదం తెలిపింది. విద్యా నాణ్యతను పెంచేందుకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయనున్నారు. విద్యార్థులకు ఉన్నత స్థాయి పోటీ పరీక్షల శిక్షణ అందించేందుకు కృష్ణా జిల్లా నిమ్మకూరులోని ఏపీఆర్ జూనియర్ కళాశాలలో వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఐఐటీ--జేఈఈ, నీట్ అకాడమీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మరో ఆరు రెసిడెన్షియల్ పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా అభివృద్ధి చేసేందుకు కూడా సమావేశం ఆమోదం తెలిపింది. ▶2

## జగన్ వ్యాఖ్యలపై అచ్చెన్నాయుడు విమర్శలు

- ఎల్‌నినోపై ముందస్తు చర్యలు చేపట్టామని వెల్లడి
- రైతుల కోసం భారీ స్థాయిలో కార్యక్రమాల అమలు
- వైసీపీ పాలనలో వ్యవసాయానికి నష్టం జరిగిందని ఆరోపణ



అమరావతి, సెప్టెంబర్ 18 : ఎల్‌నినో ప్రభావంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా ఖండించారు. జగన్‌కు ఎల్‌నినోపై బాధ కాదని, అది 'అబద్ధాల నినో' డ్రామా మాత్రమేనని విమర్శించారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాన్ని ముందుగానే గుర్తించి ప్రభుత్వం క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టిందని తెలిపారు. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు కూటమి ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ రూపొందించిందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, ప్రత్యామ్నాయ సాగు విధానాల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. రైతులు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలతో వ్యవసాయ రంగాన్ని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నామని వివరించారు.'జలధార--జలహారతి' కార్యక్రమం కింద రాష్ట్రవ్యాప్తంగా 79,826 పనులు పూర్తి చేసినట్లు మంత్రి తెలిపారు. ▶2

## ధర్మం గురించి జెన్‌జీ మాటలు.. ఆనందకరం: మోహన్ భాగవత్



భారతీయుల డీఎన్ఏలోనే ధర్మం ఉందని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అధినేత మోహన్ భాగవత్ అన్నారు. ప్రస్తుతం ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో యువత విరివిగా పాల్గొంటుండడంపై సంతోషం వ్యక్తం చేశారు. మతం, ధర్మం పదవీ విరమణ తర్వాత చర్చించాల్సిన అంశాలు కావని.. అన్ని వయసుల వారు పాటించాల్సిన జీవన విధానాలని పేర్కొన్నారు. ప్రకృతిని, వన్యప్రాణులను కాపాడాల్సిన బాధ్యత కూడా మనపై ఉందన్నారు. ఉజ్జయినిలో నిర్వహించిన యువ ధర్మ సంసద్‌లో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.'ధర్మం, మతం అనేవి కేవలం వృద్ధులకు సంబంధించిన విషయాలని కొందరు భావిస్తున్నారు. గీత, రామాయణం వంటివి పదవీ విరమణ తర్వాత చదవాల్సిన పుస్తకాలని అనుకుంటున్నారు. ఇటువంటి తరుణంలో జెన్‌జీ ధర్మం, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, భజనలపై ఆసక్తి చూపిస్తుండడం సంతోషకరమైన విషయం. ధర్మం భారతీయుల డీఎన్ఏలోనే ఉంది.. మన చర్యలకు దిశానిర్దేశం చేస్తుందనడానికి ఇదే ఉదాహరణ. విశ్వగురువుగా ఎదగాలంటే.. పూర్వీకుల నుంచి పొందిన ఈ ఆధ్యాత్మిక వారసత్వాన్ని భారత్ కొనసాగించాలి' అని మోహన్ భాగవత్ పేర్కొన్నారు.

## నంది నాటకోత్సవాలకు తెనాలి వేదిక

- జనవరిలో వారంపాటు నాటక ప్రదర్శనలు - కందుకూరి అవార్డుల సంఖ్య పెంపు - త్వరలో నోటిఫికేషన్ విడుదల



అమరావతి, సెప్టెంబర్ 18 : రాష్ట్రంలో తెలుగు నాటకరంగానికి మరింత ప్రోత్సాహం అందించే లక్ష్యంతో వచ్చే ఏడాది జనవరిలో తెనాలి వేదికగా నంది నాటకోత్సవాలను నిర్వహించనున్నట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించారు. నంది నాటకోత్సవాలు కేవలం నాటకాల ప్రదర్శనలకే పరిమితం కాకుండా తెలుగు సంస్కృతి, సాహిత్యం, రంగస్థల కళల వైభవాన్ని ప్రతిబింబించే మహోత్సవంగా నిలవనున్నాయని తెలిపారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర, టీవీ, నాటకరంగ అభివృద్ధి సంస్థ ఎండీ విశ్వనాథన్‌తో కలిసి మంత్రి ఈ వివరాలను వెల్లడించారు. జనవరి 10న కందుకూరి అవార్డుల ప్రదానోత్సవాన్ని నిర్వహించి, అనంతరం వారం రోజుల పాటు నాటకాల ప్రదర్శనలు చేపట్టనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన కళాకారులు ▶2

## విశాఖకు భారీ ఐటీ పెట్టుబడుల వరం

- చంద్రబాబు నేతృత్వంలో కీలక నిర్ణయాలు
- లోకేశ్ చొరవతో పెట్టుబడుల ప్రవాహం
- డెలాయిట్, ముత్తూట్ ఫిన్‌కార్ప్ కేంద్రాలకు ఆమోదం
- యువతకు వేలాది ఉద్యోగాల అవకాశం



అమరావతి, సెప్టెంబర్ 18 : ఆంధ్రప్రదేశ్‌ను సమాచార సాంకేతిక రంగంలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన 21వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యంగా విశాఖపట్నాన్ని అంతర్జాతీయ స్థాయి సాంకేతిక కేంద్రంగా అభివృద్ధి చేయడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఈ సమావేశంలో మొత్తం 10 సమాచార సాంకేతిక ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. వీటి ద్వారా రాష్ట్రానికి రూ.526.25 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. ఆమోదం పొందిన ప్రాజెక్టులలో అధిక భాగం విశాఖపట్నంలో ఏర్పాటు కానుండటంతో నగర ఆర్థికాభివృద్ధికి కొత్త ఊపు రానుంది. పెట్టుబడుల రాకతో పాటు అధునిక సాంకేతిక రంగాల్లో కొత్త అవకాశాలు కూడా అందుబాటులోకి రానున్నాయని అధికారులు పేర్కొన్నారు. రాష్ట్ర సమాచార సాంకేతిక శాఖ చేపడుతున్న చర్యలు, పెట్టుబడిదారులకు కల్పిస్తున్న సౌకర్యాలు ఫలితాలను ఇస్తున్నాయని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. రాష్ట్రంలో అనుకూల పారిశ్రామిక వాతావరణం, మెరుగైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన యువత లభ్యత వంటి ▶2

## విశాఖలో చారిత్రక ఘట్టం

**విశాఖలో 40 ఏళ్ల సమస్యకు కూటమి ప్రభుత్వం పరిష్కారం**

**నేడు 28,445 కుటుంబాలకు ఇంటి పట్టాలు పంపిణీ చేయనున్న సీఎం చంద్రబాబు**



విశాఖపట్నం, సెప్టెంబర్ 18 : విశాఖపట్నంలో దశాబ్దాలుగా నెలకొన్న ఒక జటిల సమస్యకు పరిష్కారం లభించింది. ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుని, వాటిపై యాజమాన్య హక్కుల కోసం 40 ఏళ్లుగా ఎదురుచూస్తున్న వేలాది పేద, మధ్య తరగతి కుటుంబాల కల రేపు సాకారం కానుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం విశాఖపట్నం వేదికగా ఈ చారిత్రక కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. మొత్తం 28,445 కుటుంబాలకు రూ.8,874 కోట్ల విలువైన భూమిపై సంపూర్ణ హక్కులు కల్పిస్తూ పట్టాలను అందజేయనున్నారు.

**దశాబ్దాల సమస్యకు ఫుల్‌స్టాప్**

విశాఖ నగర పరిధిలోని అనేక ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాల్లో పేదలు ఇళ్లు నిర్మించుకుని దశాబ్దాలుగా నివసిస్తున్నారు. అయితే, ఆ ఇంటి స్థలంపై వారికి పూర్తి హక్కులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆస్తిని అమ్ముకోలేని, బదలాయించలేని పరిస్థితితో పాటు, భవిష్యత్తుపై భరోసా కరవైంది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కూటమి ప్రభుత్వం నడుం బిగించింది. మొత్తం 399 ఎకరాల విస్తీర్ణంలోని 19,33,853 చదరపు గజాల భూమిని క్రమబద్ధీకరించి, ఆయా కుటుంబాలకు పూర్తి హక్కులు కల్పించేందుకు రంగం సిద్ధం చేసింది. ▶2

## రాయలసీమ కోసం కొత్త రాజకీయ వేదిక

- విజయసాయిరెడ్డి కొత్త పార్టీ ప్రకటన
- రాయలసీమ అభివృద్ధే ప్రధాన లక్ష్యమని వెల్లడి
- చంద్రబాబు, జగన్ పాలనలపై విమర్శలు
- యువత భాగస్వామ్యంతో 'రతనాల సీమ' లక్ష్యం



అనంతపురం, సెప్టెంబర్ 18 : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో త్వరలోనే కొత్త ప్రాంతీయ రాజకీయ పార్టీ ఆవిర్భవించబోతోందని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ప్రకటించారు. అనంతపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, రాయలసీమ ప్రాంత అభివృద్ధి, స్థానిక ప్రజల ఆత్మగౌరవ పరిరక్షణ లక్ష్యంగా ఈ రాజకీయ వేదిక ఏర్పాటవుతోందని తెలిపారు. రాష్ట్ర రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలికేలా ఈ పార్టీ పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా పార్టీ కార్యాచరణ ▶2

## విజయవాడ మేయర్ స్థానం ముస్లింలకే ఇవ్వాలి: పార్టీ అధిష్ఠానాన్ని కోరిన జలీల్ ఖాన్



విజయవాడ, సెప్టెంబర్ 18 : విజయ వాడ నగర పాలక సంస్థ రాబోయే ఎన్నికల్లో మేయర్ పీఠం కేటాయింపుపై మాజీ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నాయకుడు జలీల్ ఖాన్ చేసిన వ్యాఖ్యలు స్థానిక రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. విజయవాడ మేయర్ స్థానాన్ని రాబోయే ఎన్నికల్లో ముస్లిం మైనారిటీ అభ్యర్థికే కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా పార్టీ అభివృద్ధికి, విజయానికి కట్టుబడి ఉన్న ముస్లిం వర్గానికి తగిన రాజకీయాధికారం ఇవ్వడం ద్వారా వారి సేవలను గుర్తించాలని అధిష్ఠానానికి విజ్ఞప్తి చేశారు.ముస్లిం జనాభా ప్రాతిపదికన మేయర్ స్థానాన్ని మైనారిటీలకు కేటాయిస్తే నగరంలో పార్టీ గెలుపు మరింత సులువవుతుందని జలీల్ ఖాన్ ధీమా వ్యక్తం చేశారు. ఈ విషయంలో మైనారిటీ వర్గంలో ఎలాంటి విభేదాలు కానీ, అంతర్గత పోటీ కానీ ఉండదని, అభ్యర్థి ఎవరైనా సరే ఐక్యంగా పనిచేసి పార్టీని గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. అయితే, స్థానిక సంస్థల రిజర్వేషన్లలో భాగంగా మేయర్ స్థానం గనుక మహిళలకు కేటాయించాల్సి వస్తే, తన కుమార్తె (షబానా ఖాన్)కు ఆ అవకాశం కల్పించాలని ఆయన బహిరంగంగా అధిష్ఠానాన్ని కోరారు. తన కుమార్తెకు అవకాశం ఇస్తే విజయవాడ నగర సమగ్ర అభివృద్ధికి సమర్థవంతంగా కృషి చేస్తుందని పేర్కొన్నారు.

# విశాఖకు భారీ ఐటీ పెట్టుబడుల వరం



అంశాలు ప్రముఖ సంస్థలను అకర్షిస్తున్నాయని పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ సంస్థలు కూడా రాష్ట్రంలో కార్యకలాపాలు ప్రారంభించేందుకు అసక్తి చూపుతున్నట్లు సమాచారం. అమోదం పొందిన ప్రాజెక్టులలో ప్రముఖ అంతర్జాతీయ కన్సల్టింగ్ సంస్థ డెలాయిట్ విశాఖపట్నంలో అత్యాధునిక కార్యకలాపాల కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. రూ.43.75 కోట్ల పెట్టుబడితో 2,500 సీట్ల సామర్థ్యం కలిగిన ఈ కేంద్రం ద్వారా వివిధ సాంకేతిక సేవలు అందించను న్నారు. సంస్థ కార్యకలాపాల ప్రారంభంతో స్థానిక యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. విశాఖలో ఉన్న ప్రతిభావంతులైన యువకులకు ఇది ఒక ముఖ్య అవకాశంగా భావిస్తున్నారు.అదే విధంగా ముత్తూట్ ఫిన్‌కార్ప్ సంస్థ రూ.100 కోట్ల పెట్టుబడితో సమాచార సాంకేతికత, కృత్రిమ మేధస్సు అధారిత కార్యకలాపాల కోసం 2,400 సీట్ల సామర్థ్యంతో భారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. డెలాయిట్, ముత్తూట్ ఫిన్‌కార్ప్ సంస్థల ప్రాజెక్టుల ద్వారానే దాదాపు ఐదు వేల మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టులు రాష్ట్రంలో ఉన్నత సాంకేతిక రంగాల అభివృద్ధికి బలమైన పునాది వేయనున్నాయని అధికారులు భావిస్తున్నారు. మొత్తం అమోదం పొందిన 10 ప్రాజెక్టులలో ఏడు ప్రాజెక్టులు క్వాంటం సాంకేతికతకు సంబంధిం చినవిగా ఉండటం విశేషం. భవిష్యత్ ప్రపంచ సాంకేతిక రంగాన్ని ప్రభావితం చేసే ఈ రంగంలో అంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోం ది. ఈ పెట్టుబడుల అమలుతో విశాఖపట్నం దేశంలోని ప్రముఖ సమాచార సాంకేతిక కేంద్రాలలో ఒకటిగా ఎదగడంతో పాటు రాష్ట్ర అర్థికాభివృద్ధికి, యువత ఉపాధికి గణనీయమైన ఊతం లభించను ందని అధికారులు అశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## రాయలసీమ కోసం కొత్త రాజకీయ వేదిక

రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీలుగా ఉన్న తెలుగుదేశం పార్టీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలు కుటుంబ రాజకీయాలకే అధిక ప్రాధాన్యం ఇచ్చాయని విజయసాయిరెడ్డి విమర్శించారు. రాయలసీమ ప్రాంత సమస్యలు, ప్రజల అవసరాలు, అభివృద్ధి అంశాలు తగిన ప్రాధాన్యం పొందలేదని అన్నారు. అసలైన రాయలసీమ పౌరుషాన్ని ప్రాంతీయ ప్రయోజనాలను కాపాడే బాధ్యత తమ కొత్త పార్టీ తీసుకుంటుందని స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకునే రాజకీయాలకు తాము కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా రెడ్డి కార్పొరేషన్‌ను పునరుద్ధరించకపోవడం అశ్చర్యకరమని అయన వ్యాఖ్యాని ంచారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన సమయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. వివిధ వర్గాల సంక్షేమానికి సంబంధించిన హామీలు అమలులో అశించిన పురోగతి కనిపించడం లేదని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర విభజన అనంతరం రాయలసీమ ప్రాంతానికి చెందిన నాయకులు ముఖ్యమంత్రులుగా బాధ్యతలు నిర్వహించినప్పటికీ, సాగునీటి ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాల్లో అశించిన ఫలితాలు రాలేదని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సీమ ప్రాంతానికి అత్యంత కీలకమైన ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో అమలు కాలేదని అన్నారు. అభివృద్ధి విషయంలో ప్రాంతీయ అసమానతలు కొనసాగు తున్నాయని వ్యాఖ్యానించారు.చంద్రబాబు నాయుడు, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కుటుంబాలు ఎన్నికల సమయంలో మాత్రమే రాయలసీమపై ప్రత్యేక శ్రద్ధ చూపాయని విజయసాయిరెడ్డి అరోపించారు. ఉపాధి అవకాశాల కొరత, పరిశ్రమల లేమి, సాగునీటి సమస్యల కారణంగా పెద్దఎత్తున వలసలు కొనసాగుతున్నాయని అన్నారు. ఈ పరిస్థితులను మార్చేందుకు తమ పార్టీ ప్రత్యామ్నాయ కార్యాచరణతో ముందుకు వస్తుందని తెలిపారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే యువతను రాజకీయ, సామాజిక అభివృద్ధిలో భాగస్వాములను చేస్తామని విజయసాయిరెడ్డి వెల్లడించారు. రాయలసీమను మళ్లీ "రతనాల సీమ"గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని చెప్పారు. అన్ని కులాలు, మతాలు, వర్గాలకు సమాన ప్రాధాన్యం కల్పిస్తూ సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం ప్రధాన లక్ష్యాలుగా పార్టీ ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**– మంత్రి కొలుసు పార్థసారథి చేతుల మీదుగా అందజేత**

**– రూ.40.45 లక్షల అర్థిక సాయం విడుదల**

**– పేద కుటుంబాలకు ప్రభుత్వ అండ**



నూజివీడు, సెప్టెంబర్ **18** : నూజివీడు క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మొత్తం 78 మంది లబ్ధిదారులకు రూ.40,45,205 విలువైన అర్థిక సహాయాన్ని అందజేస్తూ ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తోందని మంత్రి పేర్కొన్నారు. అనారోగ్య సమస్యలు, ప్రమాదాలు, అత్యవసర వైద్య అవసరాల కారణంగా అర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయుక్తంగా మారిందని మంత్రి తెలిపారు. అవసర సమయంలో ప్రభుత్వం అందించే ఈ సహాయం కుటుంబాలకు అర్థిక భరోసాను కల్పిస్తోందని అన్నారు.ప్రభుత్వం సంక్షేమ పాలనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా చర్యలు తీసుకుంటోందని మంత్రి వివరించారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వేలాది కుటుంబాలు వైద్య చికిత్సలు పొందుతూ ఉపశమనం పొందుతున్నాయని పేర్కొన్నారు. లబ్ధిదారులు అందుకున్న నిధులను వైద్య చికిత్సల కోసం సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. ప్రజల అరోగ్యం, సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమని, అవసరమైన ప్రతి సందర్భంలో ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని, ముఖ్యంగా అరోగ్య రంగంలో మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. వైద్య ఖర్చుల భారం కారణంగా ఎవరూ ఇబ్బందులు పడకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతి నిధులు, లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ప్రభుత్వం అందించిన అర్థిక సహాయానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ నిధులు తమకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

# విశాఖలో చారిత్రక ఘట్టం

విశాఖలో ఇంత భారీ స్థాయిలో భూముల క్రమబద్ధీకరణ చేపట్టి పట్టాలు పంపిణీ చేయడం ఇదే తొలిసారి.

**పేద కుటుంబాల కలను నిజం చేస్తున్నా: సీఎం చంద్రబాబు**

ఈ కార్యక్రమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు 'ఎక్స్' వేదికగా స్పందించారు. "తమకంటూ పూర్తి హక్కులతో సొంతిల్లు ఉండాలనేది ప్రతి ఒక్క కుటుంబ కల. అలాంటి వేల మంది కలను నిజం చేసేందుకే విశాఖ వస్తున్నా" అని అయన పోస్ట్ చేశారు. ఇది కేవలం పట్టాల పంపిణీ కాదని, 28 వేల కుటుంబాలకు వారి నివాసాలపై పూర్తి హక్కు కల్పించే చరిత్రాత్మక సందర్భమని పేర్కొన్నారు. ఈ పట్టాతో ప్రతి కుటుంబానికి విలువైన అస్తి, భవిష్యత్తుకు భద్రత, పిల్లలకు వారసత్వ సంపదతో పాటు అత్మగౌరవం, భరోసా లభిస్తాయని సీఎం వివరించారు. దశాబ్దాలుగా ఎదురుచూసిన కుటుంబాల అనందం చూడటమే ప్రభుత్వానికి నిజమైన సంతృప్తి అని అయన అన్నారు.

2014-19 మధ్య కాలంలో నాటి ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి ప్రయత్నించి కొన్ని జీవోలను జారీ చేసినా, అ తర్వాత ప్రభుత్వం మారడంతో అది పూర్తిస్థాయిలో ముందుకు సాగలేదు. మళ్ళీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించింది. జిల్లా సమీక్షల్లో ప్రజాప్రతినిధులు ఈ సమస్యను సీఎం దృష్టికి తీసుకురావడంతో, అభ్యంతరాలు లేని ప్రభుత్వ స్థలాల్లోని ఇళ్లను క్రమబద్ధీకరించాలని అయన అధికారులను అదేశించారు.

**మండలాల వారీగా లబ్ధిదారులు**

ఈ క్రమబద్ధీకరణ ద్వారా గాజువాక నుంచి భీమిలి వరకు అనేక ప్రాంతాల కుటుంబాలు లబ్ధి పొందనున్నాయి. అత్యధికంగా విశాఖ రూరల్‌లో 9,261 కుటుంబాలు, గాజువాకలో 4,353, ములగాడలో 4,213, గోపాలపట్నంలో 3,253, పెందుర్తిలో 2,722, పెదగంట్యాడలో 1,910, మహారాణిపేటలో 1,235, సీతమ్మధారలో 668, భీమిలిలో 464, అనందపురంలో 349, పద్మనాభంలో 17 కుటుంబాలు ఈ ప్రయోజనం పొందనున్నాయి.

**సీఎం పర్యటన వివరాలు**

ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం ఉదయం 10.30 గంటలకు విశాఖకు చేరుకుంటారు. ముందు గా అర్‌కే బీచ్‌లో 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులు, మత్స్యకారు లతో ముచ్చటిస్తారు. అనంతరం అంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరిగే బహిరంగ సభలో పాల్గొని, లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేస్తారు. కార్యక్రమం ముగిసిన తర్వాత తిరిగి అమరావతికి ప్రయాణమవుతారు.

## ఏపీఆర్ఎస్‌లను ప్రతిభా కేంద్రాలుగా తీర్చిదిద్దాలి: లోకేష్

దీని ద్వారా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్య అందుబాటులోకి రానుంది. సిబ్బంది సంక్షేమం విషయంలో కూడా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థల సిబ్బంది పదవీ విరమణ వయసును 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచే ప్రతిపాదనకు అమోదం లభించింది. గెస్ట్ ఫ్యాకల్టీల గౌరవ వేతనాలను పెంచడంతో పాటు శారీరక విద్య ఉపాధ్యాయులను ఉన్నత హోదాలకు అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది నియామకాల కోసం కొత్త సిబ్బంది నమూనాను కూడా అమోదించారు. మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలకు శాశ్వత భవనాలు, మెరుగైన సదుపాయాలు కల్పించాలని మంత్రి అదేశించారు. అటోమేటెడ్ స్మార్ట్ కిచెన్‌ల ఏర్పాటు, విద్యార్థుల వైద్య అత్యవసర అవసరాల కోసం ప్రత్యేక నిధుల వినియోగం, భూపతిపాలెం రెసిడెన్షియల్ పాఠశాలను ప్రపంచ స్థాయి క్రీడా కేంద్రంగా అభివృద్ధి చేసే అవకాశాలపై కూడా సమావేశంలో చర్చించారు. విద్యా రంగంలో నాణ్యత, సాంకేతికత, మౌలిక వసతుల సమన్వయంతో రాష్ట్రంలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థలను దేశంలోనే అదర్శవంతమైన సంస్థలుగా తీర్చిదిద్దాలని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు.

## జగన్ వ్యాఖ్యలపై అచ్చెన్నాయుడు విమర్శలు

ఈ చర్యల ఫలితంగా భూగర్భ జలాల మట్టం సగటున 0.79 మీటర్లు పెరిగిందని పేర్కొన్నారు. నీటి నిల్వలు పెంచడం ద్వారా సాగు, తాగునీటి అవసరాలకు భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రకృతి అధారిత సాగు విధానాలు, నీటి పొదుపు పద్ధతుల వైపు రైతులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 17 లక్షల మంది రైతులు స్వచ్ఛందంగా పంటల నిర్వహణ, నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచే పద్ధతులను అవలంబిస్తున్నారని చెప్పారు. రైతుల అదాయం పెరగడంతో పాటు వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనే సామర్థ్యం కూడా పెరుగుతోందని వివరించారు.వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు మార్కెట్ ఇంటర్వెన్షన్ కార్యక్రమాలపై కూటమి ప్రభుత్వం రూ.800 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు అచ్చెన్నాయుడు వెల్లడించారు. రైతుల ప్రయోజనాల కోసం అవసరమైన చోట ప్రభుత్వ జోక్యాన్ని పెంచామని చెప్పారు. పంటల ధరలు పడిపోకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు చెప్పుకోదగ్గ మేలు జరగలేదని అచ్చెన్నాయుడు అరోపించారు. కాగితాలపై లెక్కలు చూపిస్తూ రైతులను మోసం చేశారని విమర్శించారు. ప్రస్తుతం రైతు సంక్షేమం, నీటి సంరక్షణ, వ్యవసాయ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం పనిచేస్తోందని, వాస్తవాలను వక్రీకరించి రాజకీయ అరోపణలు చేయడం సరికాదని పేర్కొన్నారు.

## నంది నాటకోత్సవాలకు తెనాలి వేదిక



ఈ ఉత్సవాల్లో పాల్గొనే అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు.నంది నాటకోత్సవాల నిర్వహణకు సంబం ధించి రెండు మూడు రోజుల్లో అధికారిక నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. నాటక బృందాలు, రచయితలు, దర్శకులు, కళాకారులు విస్తృతంగా పాల్గొనేలా పారదర్శక విధానాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. రంగస్థల కళలకు పునర్వైభవం తీసుకురావడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నా రు. కందుకూరి ప్రతిష్టాత్మక పురస్కారాల సంఖ్యను ఐదుకు పెంచినట్లు మంత్రి ప్రకటించారు. ప్రతి పురస్కార గ్రహీతకు లక్ష రూపాయల నగదు బహుమతితో పాటు గౌరవ సత్కారం అందజేయనున్నట్లు తెలిపారు. సాహి త్యం, నాటకరంగం, కళా సేవలో విశేష కృషి చేసిన వ్యక్తులను గుర్తించి ఈ పురస్కారాలు ప్రదానం చేయను న్నట్లు చెప్పారు.రాష్ట్రంలోని 28 జిల్లాల ప్రాతిపదికన వందమందికి కందుకూరి విశిష్ట పురస్కారాలు అందిం చనున్నట్లు వెల్లడించారు. గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కళారంగానికి సేవలందించిన వారిని ప్రోత్సహించే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. యువ కళాకారులకు కూడా ప్రోత్సాహం లభించేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. సినిమా, టెలివిజన్ రంగాలకు సంబంధించిన సేవలను సులభతరం చేసేందుకు ఎఫ్‌డీసీ ద్వారా సింగిల్ విండో విధానాన్ని అమల్లోకి తీసుకువస్తున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. అలాగే ఈ వారంలోనే సినిమా, టీవీ నంది అవార్డుల ప్రకటన కూడా వెలువడే అవకాశం ఉందన్నా రు. కళలు, సంస్కృతి, సినీ పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అయన స్పష్టం చేశారు.

## పుట్టిన బిడ్డకు బంగారు ఉంగరం.. 28న ప్రారంభం



చెన్నై: ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మరో హామీని నెరవేర్చేందుకు సీఎం విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వం సిద్ధమైంది. ప్రభుత్వ అస్పత్రుల్లో జన్మించిన ప్రతి చిన్నారికీ ఒక గ్రాము బంగారు ఉంగరం ఇచ్చే పథకాన్ని ఈ నెల 28 నుంచి ప్రారంభించబోతున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. 'మేనమామ బంగారు ఉంగరం' పేరుతో ఈ పథకాన్ని సీఎం విజయ్ లాంఛనంగా ప్రారంభించనున్నారు. జూన్ 22 నుంచి పుట్టిన ప్రతి చిన్నారికీ ఈ పథకాన్ని వర్తింపజేయనున్నారు. ఇప్పటికే 1.28 లక్షల ఉంగరాలను ప్రభుత్వం సిద్ధం చేసినట్లు సమాచారం. అయితే, ఉప ఎన్నికలు జరగనున్న మధురాంతకం, ధారాపురం నియోజకవర్గాల్లో మాత్రం ఈ పథకం అమలుకు తాత్కాలిక బ్రేక్ పడనుంది. ఉచిత అల్పాహార పథకం విస్తరణకు మాత్రమే ఎన్నికల సంఘం నుంచి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి పొందిందని, బంగారు ఉంగరం పథకానికి అనుమతి లేదని ఈసీ వర్గాలు తెలిపాయి. ప్రభుత్వ వర్గాల ప్రకారం తమిళనాడులో ఏటా 7.8 లక్షల జననాలు నమోదవుతాయి. వాటిలో దాదాపు 4.2 లక్షల మంది ప్రభుత్వ అస్పత్రుల్లో జన్మించినవారే. వారందరికీ ఈ పథకాన్ని వర్తింపజేయనున్నారు.

## బెంగాల్ ఉప ఎన్నికల వేళ.. మమతకు షాక్



పశ్చిమ బెంగాల్‌లో ఉప ఎన్నికల వేళ మాజీ సీఎం మమతా బెనర్జీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రెండు స్థానాల్లో ఉప ఎన్నికకు ఇంకా నెల రోజుల సమయం ఉండగా.. మమత వర్గానికి చెందిన టీఎంసీ అభ్యర్థి సంచితా ప్రధాన్ నందిగ్రామ్ ఉప ఎన్నిక బరి నుంచి తప్పుకొన్నారు. ఈ మేరకు అమె తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. బెంగాల్ సీఎం సువేందు అధికారితో సమావేశమైన అనంతరం పోటీ నుంచి వైదొలుగుతున్నట్లు సంచిత ప్రకటించడం గమనార్హం.

**నందిగ్రామ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు: దీదీ ప్రకటన**

తన వర్గానికి చెందిన టీఎంసీ అభ్యర్థి సంచితా ప్రధాన్ నందిగ్రామ్ నుంచి నామినేషన్ ఉపసంహరించుకోవడంపై మమ తా బెనర్జీ స్పందించారు. ఇది ప్రతిపక్షాలను అంతం చేయాలనే అలోచనతో భాజపా చేస్తున్న కుట్ర అని విమర్శించారు. భాజపా గతంలో మహారాష్ట్రలోని ఉద్ధవ్ ఠాక్రే పార్టీని చీల్చిందని, ఇప్పుడు తన పార్టీనీ లేకుండా చేయాలనే ఇలాంటి కుట్రలు పన్నుతోందని అరోపించారు. ప్రజాస్వామ్యానికి ఇది చీకటి రోజని, తన వర్గం నుంచి ఎవరూ పోటీ చేయకుండా భాజపా అడ్డుకుంటోందని విమర్శించారు. ఉప ఎన్నికల కోసం ఇక నందిగ్రామ్ నుంచి మరెవరినీ బరిలోకి దించబోమని.. తమ పార్టీ కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతిస్తుందని దీదీ ప్రకటించారు. భాజపాను దేశం నుంచి వెళ్లగొట్టడమే తన లక్ష్యమని.. అందుకోసం ఇండియా కూటమి తో కలిసి పని చేస్తానని స్పష్టం చేశారు. పశ్చిమ బెంగాల్‌లో నందిగ్రా మ్‌తోపాటు రెజీనగర్ అసెంబ్లీ నియోజకవర్గాలకు అక్టోబర్ 6న ఉప ఎన్నిక జరగనున్న విషయం తెలిసిందే.

## ఐటీఐ సర్కిల్‌లో బుడ్డా వెంగళ్‌రెడ్డి విగ్రహం ఏర్పాటు



కడప, సెప్టెంబరు **18** :రాయలసీ మలో మహాదాతగా పేరుగాంచిన బుడ్డా వెంగళ్‌రెడ్డి విగ్రహాన్ని కడప నగరంలోని ఐటీఐ సర్కిల్‌లో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవిరెడ్డి, రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి దంపతులు తెలిపారు.బ్రిటిష్ పాలనా కాలంలోనే తన యావదాస్తిని పేద ప్రజల అకలి తీర్చేందుకు వినియోగించి మహాదాతగా బుడ్డా వెంగళ్‌రెడ్డి ఖ్యాతి పొందారని వారు పేర్కొన్నారు. అయన సేవలకు గుర్తింపుగా బ్రిటన్ రాణి క్వీన్ విక్టోరియా చేతుల మీదుగా బంగారు పతకంతో సత్కరించబడ్డారని తెలిపారు. రాయలసీమ రేనాటి చంద్రుడిగా పేరొందిన అయన సేవలను నేటి తరానికి తెలియజేసేలా విగ్రహా న్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ మేరకు విగ్రహం ఏర్పాటు చేయనున్న ఐటీఐ కూడలిని స్థానిక టీడీపీ నాయకులతో కలిసి శు క్రవారం సాయంత్రం ఎమ్మెల్యే మాధవిరెడ్డి, శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. విగ్రహ ఏర్పాటుకు అవసరమైన అన్ని అనుమతులు తీసుకుని త్వరలోనే పనులు చేపడతామని వారు తెలిపారు.

## అక్రమార్కులతో అధికారులు జతకట్టారు: ఆమంచి కృష్ణమోహన్!




చీరాల, సెప్టెంబర్ **18** : తీరంలోని ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులే అక్రమార్కులతో అంటకాగడం కారణంగా వందల కోట్ల విలువ చేసే భూములు చేతులు మారుతున్నాయని చీరాల మాజీ ఎమ్మెల్యే అమంచి కృష్ణమోహన్ అరోపించారు.శుక్రవారం పట్టణంలో క్రిస్టల్ మార్ట్ సముదాయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అమంచి కృష్ణమోహన్ మాట్లాడారు.పర్యాటకరంగం అభివృద్ధి చెందిన క్రమంలో తీరంలోని భూములు ఖరీదయ్యాన్నారు.దింతో నిబంధనలకు విరుద్ధంగా రామాపురంలో కోట్ల విలువ చేసే సుమారు 26 ఎకరాల ప్రభుత్వ భూములకు సంబదించిన రికార్డ్ లను తారుమారు చేశారన్నారు.పర్యవేక్షించాల్సిన అధికారులు సైతం ఇందులో ప్రాత్రధారులాగా వ్యవహరించారన్నారు.ఇలాంటి భూ దందాలకు సంబందించిన అనేక రుజువులు దగ్గరున్నాయని స్పష్టం చేశారు.భూ అక్రమాల పై ఉన్నతాధికారులను కలుస్తామన్నారు. మరోవైపు తీరంలో పర్యావరణ హితంగా నిర్మాణాలను పోత్సహిం చాల్సిన అధికారులే అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారన్నారు. కోస్టల్ రెగ్యులేషన్ జోన్ , నో డవలప్మెంట్ జోన్ లలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదని నిబంధనలు ఉన్నపటికీ ఇందుకు విరుద్ధంగా నిర్మాణాలు చేస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.కటారివారిపాలెం బాల అనే వ్యక్తికి చెందిన ఓ ప్రవేట్ రిసార్ట్స్ పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని ,అనుమతి పత్రాలలో సైతం సర్వేనెంబర్లను తప్పుగా చూపించి అధికారులను సైతం తప్పుదోవపటించారాన్ని అరోపించారు.సంబంధిత రిసార్ట్ నిబంధనలు వీల్లంఘించి నిర్మించారని నిర్ధారిస్తూ సాక్ష్యాత్తు జిల్లా కలెక్టరే వివరణ ఇచ్చారని చెప్పేరు.ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా పర్యావరణానికి హానికలిగించే అక్రమ నిర్మాణాల పై ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టాలని డిమేండ్ చేశారు. మరోవైపు ప్రభుత్వ అదాయానికి భారీగా గండికొడుతూ వందల ఎకరాల అక్రమ లై అవుట్స్ వెలుస్తుంటే అధికారయంత్రా ంగం నిమ్మకునీరెక్కినట్లు వ్యవహరిస్తుందన్నారు.ఎకరానికి కనీసం 40 శాతం భూమిని స్థానిక అవసరాలకు వదలాల్సి ఉండగా ,, 10 శాతం కూడా వదలకుండా నింబంధనలకు విరుధంగా అక్రమ వెంచర్లు వేస్తున్నారన్నారు.ఇందులో ఎకరానికి ఇంత నగదు అన్ని చేతులు మారుతున్నాయని అరోపించారు .ఇందులో అధికారులు పాత్ర కూడా ఉందన్నారు.ఇక రామాపురంలో సాలిడ్ వెస్ట్ మేనెజ్మెంట్ యూనిట్ అనేది చీరాల మునిపాలిటీలోని లక్ష మంది జనాభాకు సంబందించిన అరోగ్యానికి సంబధించిన అంశమన్నారు. ఈ యూనిటీ కు అప్పట్లోనే సుమారు 9 కోట్ల రూపాయల నిధులు వెచ్చించి అనేక నూతన పరికరాలను తెప్పించి చెత్త ద్వారా సంపద ప్రజా అరోగ్యాన్ని కాపాడమన్నారు . ఇందుకు గాను కేంద్ర ప్రభుత్వం నుంచి స్వచ్ఛాసర్వేక్షణలో చీరాల మున్సిపాలిటీకి జాతీయ స్థాయి అవార్డు ను అందుకున్న విషయాన్ని అమంచి గుర్తిచేశారు .కానీ నేడు అదే యూనిట్ ను అధికారుల పర్యవేక్షణ లోపంతో మరుగున పడిందన్నారుఅటువంటి యూనిట్ ను సక్రమంగా వినియోగించకపోగా గుంటూరు, విజయవాడ చేతను తరలిస్తున్నామనే చెప్పుకొస్తున్నారని ,, తద్వారా ప్రజాధనం దుర్వినియెగం అవుతుందన్నారు .ఇక్కడ నుంచి పంపించే మరో చోటకి తరలించడం ద్వారా అక్కడ జరిగే ప్రక్రియకు ప్రాసెసింగ్ చార్జీలు , వాహనాల డీజిల్ ,మ్యాన్ పవర్ అంత కూడా స్థానిక మున్సిపాలిటీ తద్వారా ప్రజల పై పడుతుందన్నారు.ఒక్కనోక సమయంలో రాష్ట్రం లోని అన్ని మున్సిపాలిటీలకు అదర్శంగా నిలబిడి ,, మున్సిపల్ కమిషనర్లకు శిక్షణ శిబిరాలు నిర్వహించిన చీరాల మున్సిపాలిటీ,,, నేడు అ వైభవాని కోల్పోవడంతో పాటుగా చెత్త నిర్వహణకు మరో ప్రాంతానికి తరలించే పరిస్థితికి వచ్చిందంటే ఇందుకు కారణాలను ప్రజలు అర్ధం చేసుకోవాలని కోరేరు. ఈ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు మరియు మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో తీవ్ర కరువు - కరువు మండలాలు ప్రకటించాలని డిమాండ్




గుంటూరు, సెప్టెంబర్ **18** : గుంటూరు కొత్తపేట మల్లయ్య లింగం భవన్ లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో కె.వి.వి ప్రసాద్ మాట్లాడుతూ.... అంధ్రప్రదేశ్‌లో సూపర్ ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని అంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి. ప్రసాద్ అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు సకాలంలో కురవక పలు ప్రాంతాల్లో వేసిన పంటలు పూర్తిగా ఎండిపోయాయని, సుమారు 20 వేల హెక్టార్లలకు పైగా పంటలు తెగుళ్ల బారిన పడ్డాయని తెలిపారు.కృష్ణా, గోదావరి డెల్టా ప్రాంతాలు రాష్ట్రానికి ధాన్యాగారాలుగా ఉన్నప్పటికీ, ప్రస్తుతం వర్షాభావంతో పంటలు సాగు చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. అనేక మండలాల్లో సాధారణ సాగులో 10 నుంచి 20 శాతం లోపే పంటలు వేసిన పరిస్థితి ఉందని పేర్కొన్నారు. భూగర్భ జలమట్టాలు పడిపోవడంతో పాటు ప్రధాన ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు కూడా తగ్గుతున్నాయని తెలిపారు.వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కరువు మండలాలను ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ంపై ఒత్తిడి తీసుకొచ్చి రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితిని జాతీయ విపత్తుగా గుర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి కనీసం రూ.25 వేల నష్టపరిహారం అందించాలని, పంటల బీమా పరిహారం అన్ని పంటలకు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు.రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు, చేతివృత్తిదారులు, చిన్న వ్యాపారులపై ఉన్న రుణాలను రద్దు చేయాలని, కరువు కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కోల్పోకుండా ఉపాధి హామీ పథకాన్ని విస్తృతంగా అమలు చేయాలని కోరారు. కరువు నివారణకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.లక్ష కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ నెల 24, 25 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా గ్రామస్థాయిలో రైతులు, వ్యవసాయ కూలీలు, చేతివృత్తిదారులు, ప్రజలను సమీకరించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చే కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ప్రజల నుండి సంతకాలు సేకరించి గ్రామ సచివాలయాల ద్వారా మెమోరాండాలపై సంతకాలు సేకరించి జిల్లా కలెక్టర్లకు మెమొరండాలు పంపించాలని పిలుపునిచ్చారు. వాస్తవ పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కరువు మండలాల ప్రకటన, కరువు సహాయక చర్యలకు చర్యలు ప్రారంభించేలా ఉద్యమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కంజుల విఠల్ రెడ్డి, పీవీ జగన్నాథం పాల్గొన్నారు.

## 15 రోజుల్లో గార్బేజ్ పాయింట్లు మాయం కావాలి



గుంటూరు, సెప్టెంబర్ **18** :రానున్న 15 రోజుల్లో నగరంలో ఎక్కడా గార్బేజ్ పాయింట్లు కనబడకూడదని, రోడ్ల పై చెత్త వేసే వారిని గుర్తించి వారికి అపరాధ రుసుము విధించాలని నగర కమిషనర్ కె. మయూర్ అశోక్ శానిటరీ శానిటరీ ఇన్స్పెక్టర్లను అదేశించారు. శుక్రవారం నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో శానిటరీ ఇన్స్పెక్టర్లతో ప్రజారోగ్య విభాగ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం క్రింద ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, నగరంలో ఎక్కడా గార్బేజ్ పాయింట్లు లేకుండా చూడాలని, గార్బేజ్ ఎక్కడైనా వెంటనే తొలగించి, గార్బేజ్ పాయింట్ల వద్ద ఎవరు వ్యర్ధాలు వేస్తుందని నిఘా పెట్టి గుర్తించి వారికి అపరాధ రుసుము విధించాలని అదేశించారు.అంతేకాక్ స్ట్రీట్ వెండార్లు కూడా వారి వ్యాపార వ్యర్ధాలను రోడ్ల పై వేయకుండా పర్యవేక్షణ చేయాలని, ఎవరైనా వ్యర్ధాలను వేసినట్లు గుర్తించినట్లైతే, వారి వ్యాపార సముదాయాలు తొలగించాలని శానిటరీ ఇన్స్పెక్టర్లను అదేశించారు. నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై నిషేదం ఉన్నందున ప్రజలకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై విస్తృత అవగాహన కలిగించాలన్నారు.వ్యాపారస్తులు, దుకాణదారులు, రిటైల్ వ్యాపారులు, వీధి వ్యాపారులు లేదా ప్రజలుఎవరైనా నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వినియోగించినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించిన దుకాణదారులకు అపరాధ రుసుము విధించాలని అదేశించారు.ముఖ్యంగా వైన్ షాపులు, జ్యూస్ స్టాల్స్ మరియు చెరుకు రసం వ్యాపారులు ఎక్కువగా ప్లాస్టిక్ గ్లాసులను వాడి వాటిని డ్రైన్లలో వేస్తున్నారని, సదరు వ్యాపారస్తులు ప్లాస్టిక్ గ్లాస్‌లు వాడకుండా చూడాలని, ఎవరైనా వాడితే అపరాధ రుసుము విధించుటయే కాక వారి వ్యాపారాను సీజ్ చేయాలని అదేశించారు.నగరంలో ప్లాస్టిక్ నిషేధాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ తయారీ యూనిట్లు, వ్యాపార సముదాయాలలో అకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు. నగరంలో డోర్ టు డోర్ చెత్త సేకరణ నూరు శాతం జరగాలని, సైడు కాలువలను ప్రతి రోజు శుభ్రం చేయించి, డ్రైన్లలో తొలగించిన వ్యర్ధాలను ఎప్పటికప్పుడు తరలించాలన్నారు.నగరంలోని ఖాళీ స్థలాల యజమానులను గుర్తించి, వారి స్థలాలను శుభ్రం చేయించుకోనేలా అవగాహన కలిగించాలన్నారు. వర్షాలు పడినప్పుడు వెంటనే స్పందించి వర్షపు నీరు పోయేలా చేసి, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వించాలని, నగరంలో విజిబుల్ క్లీన్లీనెస్ ఉండాలని శానిటరీ ఇన్స్పెక్టర్లను అదేశించారు. రోడ్ల పై ప్రజలు సి అండ్ డి వ్యర్ధాలను వేయకుండా పర్యవేక్షించాలని, త్వరలో పారిశుధ్య కార్మికులకు హెల్త్ క్యాంపు నిర్వహించనున్నామని, దానికి అనువైన స్థలాన్ని గుర్తించాలని యంహెచ్ఓ ను అదేశించారు.సమావేశంలో ఎంహెచ్ఓ డాక్టర్ సురేష్, బయాలజిస్ట్ శేషయ్య, వెటర్నరీ డాక్టర్లు, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## నగర ప్రజలకు సురక్షితమైన తాగునీరు



గుంటూరు, సెప్టెంబర్ **18** : గుంటూరు నగరంలో పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా తాగునీటి సరఫరాను మరింత మెరుగుపరచడమే కాకుండా, విలీన గ్రామాలు, తాగునీటి సదుపాయం లేని ప్రాంతాల్లో నీటి ఎద్దడిని తీర్చేందుకు అమృత్ 2.0, యుఐఎఫ్‌డీ పథకాల ద్వారా నీటి పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడానికి గుంటూరు నగర పాలక సంస్థ సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసిందని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగర పరిధిలో ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించేందుకు సమగ్ర చర్యలు చేపడుతున్నా మన్నారు. ప్రస్తుతం నగరంలో 150.20 మిలియన్ లీటర్లు (ఎంఎల్డీ) నీటిని ప్రతిరోజూ శుద్ధి చేసే సామర్థ్యంతో 4 ఫిల్ట్రేషన్ ప్లాంట్లు అందుబాటులో ఉన్నాయని, వాటి ద్వారా 135.50 ఎంఎల్డీ నీటిని శుద్ధి చేసి పంపిణీ చేస్తున్నామన్నారు. నగరవ్యాప్తం గా నీటి సరఫరా కోసం 96 కిలోమీటర్ల పంపింగ్ మెయిన్ లైన్ మరియు 1013 కిలోమీటర్ల విస్తీర్ణంలో డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ అందుబాటులో ఉందని, 52,058 కిలో లీటర్ల సామర్థ్యం కలిగిన 41 సర్వీస్ రిజర్వాయర్లను వినియోగిస్తున్నామని, మరో 3 ప్రాంతాల్లో నూతన రిజర్వాయర్ల నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. నగరంలోని మొత్తం 2,15,298 అస్తులకు గానూ, ఇప్పటివరకు 1,54,825 కుళాయి కనెక్షన్లు ఇచ్చామని పేర్కొన్నారు.ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించేందుకు జిటి రోడ్డులోని 'ఐపిఎం ల్యాబ్', తక్కెళ్లపాడు హెడ్ వాటర్ వర్క్స్ లోని 'యూఎల్బీ ల్యాబ్' ద్వారా నిరంతరం టర్బిడిటీ, పిహెచ్, క్లోరిన్ స్థాయిలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయడం జరుగుతుంది. అలాగే ఒక్కో వార్డు సచివాలయం పరిధిలో ఎమినిటి కార్యదర్శులు రోజుకు 10 శాంపిల్స్ చొప్పున రెసిడ్యూయల్ క్లోరిన్ పరీక్షలతో పాటు హెడ్ వాటర్ వర్క్స్ లో ప్రతి వారం 21 హెచ్2ఎస్ (స్ట్రిప్స్) శాంపిల్ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వాటర్ వర్క్స్ వద్ద 2.0 పిపిఎం, నెట్‌వర్క్ చివరి పాయింట్ వరకు 0.2 పిపిఎం క్లోరినేషన్ నమోదు అయ్యేలా పర్యవేక్షిస్తున్నామని వెల్లడించారు. అంతేకాకుండా, ప్రతి నెల రిజర్వాయర్లను శుభ్రం చేసి తేదీలతో సహా బోర్డులపై ప్రదర్శిస్తూ, లీకేజీలను తక్షణమే అరికడుతున్నామన్నారు.రెడ్డిపాలెం, మదర్ థెరిస్సా నగర్, ప్రశాంతి నగర్, గోరంట్ల, మేరీప్రియ నగర్, ప్రగతి నగర్, చౌదరం, పెదపలకలూరు, అడవితక్కెళ్లపాడు, నల్లపాడు, అంకిరెడ్డిపాలెం, పొత్తూరు, ఏటుకూరు, బుడంపాడు, నగరాలు ప్రాంతాల్లోని 1.35 లక్షల జనాభాకు అదనంగా 25 ఎంఎల్డీ నీటి అవసరం ఉందని, ఈ ప్రాంతాల కోసం యూఐఎఫ్‌డీ ఫేజ్ I & II పనులను పునఃప్రారంభించడంతో పాటు, అమృత్ 2.0 పథకం ద్వారా నీటి వనరుల పెంపు మరియు డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ విస్తరణ పనులను వేగవంతం చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు.

## గుంటూరు టీడీపీ ప్రజాప్రతినిధులతో లోకేష్ ఆత్మీయ భేటీ!



గుంటూరు, సెప్టెంబర్ **18** :గుంటూరు పార్లమెంట్ పరిధిలోని తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధులతో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శుక్రవారం ఆత్మీయ విందు భేటీ నిర్వహించారు. గుంటూరు సాయిబాబా రోడ్డు, వినాయక నగర్‌లో ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు నివాసంలో జరిగిన ఈ సమావేశానికి గుంటూరు పార్లమెంట్ పరిధిలోని టీడీపీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలు, గుంటూరు పార్లమెంట్ పరిధిలో పార్టీ పరిస్థితి, స్థానికంగా ప్రజల నుంచి వస్తున్న సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ--అభివృద్ధి కార్యక్రమాల అమలు తదితర అంశాలపై నేతలు చర్చించారు. ముఖ్యంగా త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ శ్రేణులు అనుసరించాల్సిన వ్యూహంపై సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి స్థాయిలో సమన్వయంతో పనిచేయాలని మంత్రి నారా లోకేష్ నేతలకు సూచించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం పెంచుకోవాలని దిశానిర్దేశం చేశారు. స్థానిక ఎన్నికలను పార్టీకి అత్యంత కీలకంగా తీసుకుని క్షేత్రస్థాయిలో బలమైన కార్యాచరణతో ముందుకు వెళ్లాలని సూచించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని లోకేష్ సూచించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల వివరాలను ప్రతి గ్రామంలో ప్రజలకు వివరించాలని నేతలకు చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందేలా స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పనిచేయాలని సూచించారు.అదే సమయంలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో చోటుచేసుకున్న పరిణామాలు, వైసీపీ పాలనలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను కూడా ప్రజలకు వివరించాలని లోకేష్ నేతలకు సూచించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు వాస్తవాలతో సమాధానం ఇవ్వాలని, వ్యక్తిగత విమర్శలకు కాకుండా ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపైనే ప్రధానంగా దృష్టి పెట్టాలని సూచించినట్లు సమాచారం.గుంటూరు పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాల వారీగా పార్టీ పరిస్థితి, స్థానికంగా ఉన్న రాజకీయ సమీకరణాలు, రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక, సామాజిక సమీకరణాలు, స్థానిక నాయకత్వం పాత్ర వంటి అంశాలపై కూడా నేతల మధ్య అభిప్రాయాలు పంచుకున్నట్లు సమాచారం.ఈ భేటీకి గుంటూరు ఎంపీ, కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాజ్యసభ ఎంపీ భాష్యం రామకృష్ణ, గుంటూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, ఎమ్మెల్సీ అలపాటి రాజేంద్ర ప్రసాద్, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే మహ్మద్ నసీర్, పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, గుంటూరు జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు.స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడంతో పాటు గుంటూరు పార్లమెంట్ పరిధిలో నేతల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ ఆత్మీయ భేటీ సాగినట్లు టీడీపీ వర్గాలు వెల్లడించాయి.

## ఏపీలో ఏ4 మద్యం షాపుల రెన్యూవల్ ప్రక్రియ వేగవంతం!

గుంటూరు, సెప్టెంబర్ **18** : అంధ్రప్రదేశ్‌లో 2026--27 ఏడాదికి ఏ4 మద్యం షాపుల లైసెన్స్ రెన్యూవల్ ప్రక్రియకు మంచి స్పందన లభిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 3,652 ఏ4 మద్యం షాపుల్లో ఇప్పటివరకు 1,970 షాపుల నిర్వాహకులు రెన్యూవల్‌కు ముందుకు వచ్చారు. లైసెన్స్ రెన్యూవల్‌కు సెప్టెంబర్ 21వ తేదీతో గడువు ముగియనున్న నేపథ్యంలో.. చివరి రోజుల్లో మరిన్ని దరఖాస్తులు, చెల్లింపులు జరిగే అవకాశం ఉంది. రెన్యూవల్‌కు ముందుకు వచ్చిన 1,970 షాపుల్లో ఇప్పటివరకు 1,220 షాపులు పూర్తిగా లేదా పాక్షికంగా చెల్లింపులు చేశాయి. వీటి ద్వారా ప్రభుత్వానికి మొత్తం రూ.403.25 కోట్ల అదాయం సమకూరింది. చెల్లింపులు చేసిన షాపుల్లో 686 షాపులు పూర్తి మొత్తాన్ని చెల్లించగా.. మరో 534 షాపులు పాక్షికంగా చెల్లింపులు చేశాయి. దీంతో రెన్యూవల్‌కు అసక్తి చూపిన షాపుల్లో 61.9 శాతం ఇప్పటికే చెల్లింపుల ప్రక్రియను ప్రారంభించినట్లైంది. జిల్లాల వారీగా చూస్తే.. అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెన్యూవల్‌కు ముందుకు వచ్చిన మొత్తం 30 షాపుల నుంచి చెల్లింపులు జరిగాయి. విశాఖపట్నం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో రెన్యూవల్‌కు ముందుకు వచ్చిన షాపుల్లో 85 శాతం చెల్లింపులు జరిగాయి. పశ్చిమగోదావరి జిల్లాలో 84 శాతం, తూర్పుగోదావరిలో 77 శాతం, ఏలూరు జిల్లాలో 75.5 శాతం చెల్లింపులు నమోదయ్యాయి. కొన్ని జిల్లాల్లో మాత్రం రెన్యూవల్ ప్రక్రియ ఇంకా నెమ్మదిగా సాగుతోంది.మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా 1,682 షాపులు ఇప్పటివరకు రెన్యూవల్‌పై అసక్తి చూపలేదు. అదేవిధంగా 750 షాపులు రెన్యూవల్‌కు ముందుకు వచ్చినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చెల్లింపు చేయలేదు. దీంతో గడువు ముగిసేలోపు ఈ షాపుల నిర్వాహకులు చెల్లింపులు చేస్తారా లేదా అన్నది కీలకంగా మారింది.ప్రభుత్వానికి ఇప్పటివరకు వచ్చిన రూ.403.25 కోట్ల అదాయంలో వివిధ రకాల ఫీజులు, రెన్యూవల్ చెల్లింపులు ఉన్నాయి. రెన్యూవల్ అర్ఈటీ, అప్లికేషన్ ఫీజు రూపంలో రూ.236.48 కోట్లు సమకూరాయి. వార్షిక అర్ఈటీ ద్వారా రూ.145.03 కోట్లు, పర్మిట్ రూమ్ అర్ఈటీ ద్వారా మరో రూ.21.81 కోట్లు ప్రభుత్వానికి వచ్చాయి.2026--27 ఏడాదికి ఏ4 మద్యం షాపుల లైసెన్స్ రెన్యూవల్ ప్రక్రియలో ఇప్పటివరకు దాదాపు సగానికి పైగా షాపులు అసక్తి చూపినప్పటికీ, ఇంకా గణనీయ సంఖ్యలో షాపులు రెన్యూవల్‌కు ముందుకు రావాల్సి ఉంది. సెప్టెంబర్ 21 గడువు నేపథ్యంలో మిగిలిన షాపుల విషయంలో వచ్చే స్పందనపై మద్యం షాపుల తదుపరి ప్రక్రియ అధారపడనుంది.

## విజయవాడలో నిరుద్యోగ వెటర్నరీ డాక్టర్ల మహాధర్నా

**విజయవాడ, సెప్టెంబర్ 18**: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నిరుద్యోగ వెటర్నరీ వైద్యులు ఈరోజు విజయవాడ లబ్బీపేటలోని పశుసంవర్ధక శాఖ డైరెక్టరేట్ ప్రధాన కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిం చారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి 100 మందికి పైగా నిరుద్యోగ వెటర్నరీ వైద్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.గత మూడు రోజుల వ్యవధిలో పశువైద్యుల నియామ కాలకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన వివిధ జీవోలపై నిరుద్యోగ వెటర్నరీ వైద్యులు తీవ్ర అభ్యం తరం వ్యక్తం చేశారు. ముఖ్యంగా జీవో నం.52 అమలును నిలిపివే యడం, అనంతరం కొత్త నియామక విధానాన్ని తీసుకురావడం వల్ల తమకు అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గత 70 సంవత్సరా లుగా పశుసంవర్ధక శాఖలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు ప్రత్యక్ష నియామక విధానం ద్వారా భర్తీ అవుతున్నాయని, అయితే ప్రస్తుతం ఆ విధానంలో మార్పులు చేస్తూ ప్రభుత్వం కొత్త జీవోలు తీసుకురావడం తమ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని నిరుద్యోగ వెటర్నరీ వైద్యులు పేర్కొన్నారు. జీవో నం.52లో నిర్దేశించిన విధానంలో సీనియారిటీ, ప్రభుత్వ/కాంట్రాక్ట్ సర్వీస్, పీజీ విద్యార్హత, యూజీ గ్రేడ్ తదితర అంశాలకు వెయిటేజీ ఇచ్చి మెరిట్ ఆధారంగా నియామకాలు చేపట్టే విధానం ఉందని వారు తెలిపారు. ఈ ప్రమాణా లకు అర్హత సాధించేందుకు అనేక మంది వెటర్నరీ వైద్యులు గత 8--10 సంవత్సరాలుగా వివిధ ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్ట్ మరియు ఇతర తాత్కాలిక విధానాల్లో తక్కువ వేతనాలతో సేవలందిస్తున్నారని తెలిపారు. అయితే ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా, దశాబ్దాలుగా కొనసాగు తున్న నియామక విధానంలో ఆకస్మికంగా మార్పులు తీసుకురావడం వల్ల తమ దీర్ఘకాలిక సేవ, పీజీ విద్యార్హతలు అనుభవానికి విలువ లేకుండా పోయే పరిస్థితి ఏర్పడిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

# జానపాడు ఘటనపై పీడీఎం నాయకుల ఆగ్రహం



పిడుగురాళ్ల.సెప్టెంబర్ 18 రాజధాని వాయిస్ :జానపాడు గ్రామంలో వినాయకుడి ఊరేగింపు సందర్భంగా శబ్ద కాలుష్యంపై అభ్యంతరం తెలిపినందుకు కోడిరెక్క శ్రీనివాసరావు, హేమంత్‌లపై కొందరు దాడి చేసి గాయపరిచారని పీడీఎం పల్నాడు జిల్లా నాయకులు ఆరోపించారు. నరసరావుపేట ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను నాయకులు పరామర్శించారు. బాధితులపై దాడి చేసి కులం పేరుతో దూషించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి న్యాయం చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని వారు పేర్కొన్నారు.

# ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలు ఖచ్చితంగా పాటించాలి





నరసరావుపేట.సెప్టెంబర్ 18,రాజధాని వాయిస్:పల్నాడు జిల్లా రవాణా అధికారి కార్యాలయంలో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి మాట్లాడుతూ,ట్రాఫిక్ నియమాలు డ్రైవర్ లు అందరూ తప్పనిసరిగా పాటించాలని, యూనిఫామ్ ధరించాలని, ఓవర్ లోడ్ చేయకూడదని, మద్యం సేవించి వాహనం నడపకూడదని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్, ఆర్.సి,ఇన్సూరెన్స్,ఫిట్ నెస్, పర్మిట్ వంటి పత్రాలు కచ్చితంగా కలిగి ఉండాలని తెలిపారు. చిలకలూరిపేట ఆటో ప్రమాదం గురించి అవగాహన ఏర్పరచారు.నరసరావుపేట ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్మ లోకనాథం మాట్లాడుతూ వేగ పరిమితి పాటించాలని, లేన్ క్రమశిక్షణ పాటించాలని, వాహనం నడుపుతూ సెల్ ఫోన్ మాట్లాడవద్దని,మీటర్, చార్జీల పట్టిక తప్పనిసరిగా ప్రదర్శించాలని, స్కూల్ పిల్లలను ఓవర్ లోడ్ చేయకూడదని, ప్రయాణికులతో మర్యాదగా వ్యవహరించాలన్నారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు మాట్లాడుతూ వాహన ఫిట్ నెస్ పాటించాలని, పత్రాలను సకాలంలో రెన్యువల్ చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నరసరావుపేట మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్స్ యన్.శివనాగేశ్వరరావు, కె.కరుణాకరన్, వంశికృష్ణ, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ కార్యాలయ నిర్మాణం వేగవంతం చేయాలి

కాకినాడ, సెప్టెంబర్ 18 : కాకినాడ నగరపాలక సంస్థ నూతన కార్యాలయ భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, కార్పొరేషన్ ప్రత్యేక అధికారి ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నగర ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందించేందుకు నిర్మిస్తున్న ఈ భవనం పనుల పురోగతిని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ ప్రాంగణాన్ని సందర్శించిన కలెక్టర్ భవనం వివిధ విభాగాల పనులపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు, కొనసాగుతున్న నిర్మాణ దశలు, మిగిలిన పనులపై సమీక్ష నిర్వహించారు. పనుల్లో జాప్యం లేకుండా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు.భవన నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్మాణ సామగ్రి వినియోగం, భద్రతా ప్రమాణాలు, సాంకేతిక అంశాల విషయంలో ఎలాంటి రాజీ పడకూడదన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని అన్ని సదుపాయాలతో భవనాన్ని నిర్మించాలని సూచించారు. నగరపాలక సంస్థ సేవలను ఒకే చోట నుంచి సమర్థవంతంగా అందించేందుకు ఈ నూతన కార్యాలయం ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. ప్రజలకు వేగవంతమైన సేవలు, మెరుగైన పరిపాలన అందించే విధంగా కార్యాలయాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆధునిక సౌకర్యాలతో భవనాన్ని తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు.

# స్వచ్ఛతతోనే వికసిత భారత్ సాధ్యం



చందర్లపాడు, సెప్టెంబర్ 18 : స్వచ్ఛతను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచినప్పుడే స్వచ్ఛ భారత్, వికసిత భారత్ లక్ష్యం సాకారమవుతుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య అన్నారు. చందర్లపాడులో నిర్వహించిన "స్వచ్ఛత 2026 – – సహభాగ్" కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఆమె పాల్గొని ప్రజలకు స్వచ్ఛత ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. "స్వచ్ఛతలోనే స్వచ్ఛ భారత్, వికసిత భారత్" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా, జాయింట్ కలెక్టర్ ఇలేఖ్య, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. ర్యాలీ ద్వారా ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించేందుకు చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాలు శుభ్రంగా ఉండేందుకు ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పరిశుభ్రతను జీవనశైలిలో భాగంగా మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం తునికిపాటి ఫంక్షన్ హాల్ ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని భవిష్యత్ తరాలకు అందించవచ్చని తెలిపారు. మొక్కల సంరక్షణను కూడా సామాజిక బాధ్యతగా తీసుకోవాలని సూచించారు.స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ రెండూ సమాజ అభివృద్ధికి కీలక అంశాలని సౌమ్య పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రత కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ లక్ష్యాన్ని సాధించవచ్చని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమంతో పాటు స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని తంగిరాల సౌమ్య తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# వినాయక మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు, సెప్టెంబర్ 18 : గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి శుక్రవారం నియోజకవర్గంలోని పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి శ్రీ వినాయక స్వామివారిని దర్శించుకుని ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని ప్రార్థించారు. అలాగే వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించి నిర్వాహకులను అభినందించారు.తొలుత 38వ డివిజన్ రాజేంద్రనగర్ మెయిన్ రోడ్డులో గణేష్ ఉత్సవ కమిటీ మరియు నందమూరి యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం 43వ డివిజన్ విద్యానగర్ జీరో లైన్‌లో రావి రామచంద్రరావు మరియు విద్యానగర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అదే విధంగా 43వ డివిజన్‌లోని సాయిబాబా రోడ్ నార్నీ టవర్స్ సెంటర్ వద్ద గణపతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదాన సేవ అందిస్తున్న యువతను అభినందించారు. అనంతరం 32వ డివిజన్ బ్రాడీపేట 6/18 ప్రాంతంలో బ్రాడీపేట ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి అన్నదాన కార్యక్రమానికి హాజరై నిర్వాహకులతో కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.25వ డివిజన్ శ్రీ లక్ష్మీనగర్ 1/6వ లైన్‌లో శ్రీ సిద్ధి వినాయక ఫ్రెండ్ సర్కిల్ మరియు అధ్యక్షులు గాలం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ, వినాయక చవితి ఉత్సవాలు భక్తి, ఐకమత్యం, సామాజిక సేవకు ప్రతీకలని అన్నారు. యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదానాలు, సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు.

# అంజిలి రెడ్డి వివాహ శుభవార్త





ఇడుపులపాయ, సెప్టెంబర్ 18 : వైఎస్ కుటుంబంలో మరో శుభ ఘడియ ఆవిష్కృతమైంది. వైఎస్ షర్మిల కుమార్తె వైఎస్ అంజిలి రెడ్డి, సోమల రఘురామ్ రెడ్డిల వివాహం నిశ్చయమైన సందర్భంగా కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని వైఎస్ షర్మిల ప్రకటిస్తూ తమ కుటుంబానికి ఇది ఎంతో సంతోషకరమైన క్షణమని పేర్కొన్నారు. ఇరువురి కలయిక దైవ సంకల్పంగా భావిస్తున్నట్లు తెలిపారు. స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశీస్సులతో అంజిలి రెడ్డి, రఘురామ్ రెడ్డిల నూతన జీవితం ప్రారంభం కానుందని షర్మిల పేర్కొన్నారు. ఈ నెల 24న నిశ్చితార్థ వేడుక నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అనంతరం నవంబర్ 25న వివాహం, డిసెంబర్ 5న రిసెప్షన్ కార్యక్రమం జరగనున్నట్లు తెలిపారు. ఈ శుభవార్తను కుటుంబ సభ్యులు, అభిమానులతో పంచుకోవడం ఆనందంగా ఉందన్నారు.వివాహానికి సంబంధించిన తొలి ఆహ్వాన పత్రికను ఇడుపులపాయలోని వైఎస్ ఘాట్ వద్ద ఉంచి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ షర్మిల కుటుంబ సభ్యులు, అలాగే వరుడు రఘురామ్ రెడ్డి తల్లిదండ్రులు పాల్గొన్నారు. వైఎస్ సమాధి వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి వివాహ కార్యక్రమాలు విజయవంతంగా జరగాలని ఆకాంక్షించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశీస్సులు తమ కుటుంబానికి ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలుస్తాయని షర్మిల పేర్కొన్నారు. పిల్లల జీవితాల్లో ఆయన దీవెనలు కొండంత అండగా ఉంటాయని తెలిపారు. ఆయన చూపిన విలువలు, సన్మార్గం కొత్త తరం కూడా అనుసరించాలని ఆకాంక్షించారు.అంజిలి రెడ్డి, రఘురామ్ రెడ్డిల దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని కుటుంబ సభ్యులు ఆశీర్వదించారు. పరస్పర అవగాహన, ప్రేమాభిమానాలతో వారు నూరేళ్ళు ఆనందంగా జీవించాలని కోరుకున్నారు. ఈ వివాహ వేడుక వైఎస్ కుటుంబంలో ప్రత్యేక సందర్భంగా నిలవనుందని పేర్కొన్నారు. వైఎస్ కుటుంబానికి చెందిన నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు కాబోయే వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. నూతన దంపతుల జీవితం ఆనందమయం కావాలని ఆకాంక్షిస్తూ ఆశీస్సులు అందిస్తున్నారు. రాబోయే వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.

# అబ్బరాజుపాలెంలో సీఎం పర్యటన ఏర్పాట్లు

– చంద్రబాబు పర్యటనకు అధికారుల సన్నాహాలు
– సాయికాంత్ వర్మ కీలక ఆదేశాలు
– ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రి శంకుస్థాపన కార్యక్రమం
– భూ సమీకరణ వేగవంతం చేయాలని సూచన



గుంటూరు, సెప్టెంబర్ 18 : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 23న తుళ్లూరు మండలం అబ్బరాజుపాలెంలో పర్యటించనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లను పక్కాగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.యం. సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా జరిగేలా ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ మేరకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సంబంధిత అధికారులతో ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. అబ్బరాజుపాలెంలో జరగనున్న ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి శంకుస్థాపన కార్యక్రమానికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమ వేదిక, అతిథుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు, ప్రజలకు తగిన సీటింగ్ సౌకర్యం కల్పించాలని సూచించారు. పార్కింగ్, రాకపోకల నిర్వహణ, భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత శాఖలను ఆదేశించారు.పర్యటనకు వచ్చే ప్రజలకు తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ దీపాలు వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అత్యవసర పరిస్థితులకు తక్షణ వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమ ప్రాంగణంలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఇదే సమావేశంలో రాజధాని భూ సమీకరణ ప్రక్రియపై కూడా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. అక్టోబర్ మొదటి వారం నాటికి భూ సమీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ అవగాహన కల్పించాలని సూచించారు.భూములను భౌతికంగా పరిశీలించి సమీకరణ ప్రక్రియలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిప్యూటీ కలెక్టర్లకు ఆదేశించారు. ప్రక్రియను మరింత వేగవంతం చేసి నిర్ణీత గడువులో లక్ష్యాలను పూర్తి చేయాలని చెప్పారు. రాజధాని అభివృద్ధి పనులకు భూ సమీకరణ కీలకమని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సీఆర్‌డీఏ అదనపు కమిషనర్ ఏ.భార్గవ్ తేజ, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె. విజయలక్ష్మి, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి. విజయలక్ష్మి, ఎంటీఎంసీ కమిషనర్ అలీం భాషా, రహదారులు భవనాల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ శ్రీనివాస్ మూర్తి, డీఎస్పీ మురళీకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు. పర్యటనతో పాటు రాజధాని అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు.

# ఆళ్లగడ్డలో అఖిలప్రియ క్యాడర్ సమావేశం



ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 18 : ఆళ్లగడ్డలోని క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియ పార్టీ నాయకులు, కార్యకర్తలతో క్యాడర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై సమావేశంలో సమీక్ష నిర్వహించారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజల అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని నాయకులకు సూచించారు. ప్రజలతో నిరంతరం సంబంధాలు కొనసాగించాలని కోరారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రతి ఇంటికి చేరేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని అఖిలప్రియ దిశానిర్దేశం చేశారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ప్రజలకు అందుతున్న సేవలపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవడం ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకుల బాధ్యత అని అఖిలప్రియ పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.పార్టీ బలోపేతంలో కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని ఆమె పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తూ ప్రజల మధ్య పార్టీకి మంచి గుర్తింపు తీసుకువస్తున్న కేడర్‌కు అభినందనలు తెలిపారు. కార్యకర్తల సేవల వల్లే పార్టీ మరింత బలపడుతుందని అన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని అఖిలప్రియ స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎప్పుడూ ముందుండి పనిచేస్తానని తెలిపారు. అంకితభావంతో పనిచేస్తున్న పార్టీ కేడరే తనకు ప్రధాన బలమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# బొల్లాపల్లిలో టీడీపీలోకి 20 కుటుంబాలు: ఎమ్మెల్యే ఏలూరి



మార్టూరు సెప్టెంబర్ 18 :: మార్టూరు మండల పరిధి లోని బొల్లాపల్లి గ్రామానికి చెందిన బేడ బుడగ జంగం సామాజిక వర్గానికి చెందిన 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వారికి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. చిత్తారి చిన్న పెద్దన్న, కప్పెర అంజయ్య, తూర్పాటి పెద్ద వెంకటయ్య, కప్పెర రవిబాబు, విభూది హనుమంతుతో పాటు 20 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడు తూ తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమన్నారు. టీడీపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలు, నాయకులకు ఎల్లప్పు డూ అండగా ఉంటామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమానికి ఆకర్షితులై పలువురు పార్టీలో చేరారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ముద్దన హనుమంతరావు , గొట్టిపాటి నరసింహారావు అడ్డగడ్డ నాగే శ్వరరావు, కుక్కపల్లి వెంకట్రావు, కరణం మారుతి పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED AND OWNED BY PAGALA PURNA CHANDRA RAO. MUTUKURU (POST) DURGI MANDAL MACHERLA CONSTITUENCY. PALNADU DISTRICT.AP.DOOR N0 0-004 PINCODE 522612 PHONE NUMBER 9030343195. PRINTED AT SRI KANAKA BHARGAV OFF-SET PRINTERS. MAIN ROAD ANJANEYA COLONY REDDYPALEM GUNTUR 522009 ANDHRA PRADESH . EDITOR :PAGALA PURNA CHANDRA RAO
RNI NO :APTEL/2023/90201PHONE NUMBER : 9030343195.EMAIL. rajadhanivoicedaily@gmail.com